# 9. దుస్తుల పరిరక్షణ మరియు నిర్వహణ

**శుభ్రమైన దుస్తులను మనం వాడటం వలన చాలా మంచిగా అనిపిస్తుంది. పరిశుభ్రమైన బట్టలు ధరించడం వల్ల మన వ్యక్తిత్వాన్ని మెరుగుపరుస్తుంది. అందువల్ల మనం దుస్తులను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తాము. వాటిని ఉతికి, ఆరవేసి, ఇస్త్రీ చేస్తాము. దీనివల్ల దుస్తుల యొక్క మన్నిక పెరుగుతుంది. దుస్తులను ఎలా పరిరక్షించుకోవాలో తెలుసుకుందాం.**

**ఉద్దేశ్యం**

- శుభ్రమైన బట్టల గురించి అవగాహన కల్పించుట
- దుస్తులపై పడిన మరకల గురించి అవగాహన
- వేరు వేరు మరకలు ఏ విధంగా తొలగించాలో తెలుసుకొనుట

**రండి చర్చిద్దాము :**

దుస్తులను ఉతకడం ఎందుకు అవసరం?

**క్రింద ఇవ్వబడిన పేరాను పెద్దగా మరియు స్పష్టంగా చదవండి:**

దుస్తులను ఉతకడం ఎందుకు అవసరం? మనందరికీ తెలుసు. దుస్తులను వాడటం వల్ల అవి మురికి అవుతాయి. వాటిని ఉతకవలసి వస్తుంది. మురికి, మరకలు, దుమ్ము, ధూళి, గ్రీజ్ మరియు చెమట కారణంగా దుస్తులను ఉతకాల్సి వస్తుంది. దుస్తులను ఎక్కువ రోజులు ఉతకకుండా ఉంటే వాటికి అనేక రకాలైన నష్టాలు జరగవచ్చు. ఉదాహరణ

1. దుస్తులపై మరకల పడటం వల్ల దుమ్ము, ధూళి, హానికర క్రిములు చర్మంపై ఉత్పన్నమౌతాయి. దానివల్ల చర్మవ్యాధులు రావచ్చు మరియు వ్యక్తిగత పరిశుభ్రత సమస్యలను సృష్టిస్తుంది.

2. మురికి దుస్తులు ధరించడం వల్ల దానిలో నుండి దుర్గంధం వస్తుంది.

3. దుస్తులపై పడిన దుమ్ము మరకలను ఎక్కువ రోజుల వరకు ఉంచినట్లయితే దుస్తుల యొక్క మన్నిక తగ్గుతుంది.

4. మరకలు పడిన దుస్తులను ధరించడం అంతగా బాగుండదు.

దుస్తులను ధరించినప్పుడల్లా ఉతకవలసిన అవసరం లేదు. ఏ కాలంలో ఏ దస్తులు వేసుకున్నామని

దానిపైన ఆధారపడి ఉంటుంది. వాతావరణం అనుకూలంగా ఉంటే చెమట ఎక్కువగా రాదు. కాబట్టి ఈ దుస్తులను తిరిగి ఉపయోగించవచ్చు.

**ఆక్టివిటీ–1 :** ఈ క్రింద ఇవ్వబడిన పట్టికలో త్వరగా పోయే మరకలు మరియు కఠిన మరకల గురించి వర్గీకరణ చేయండి.

| త్వరగా పోయే మరకలు | కఠిన మరకలు |
|---|---|
| | |
| | |
| | |
| | |

పైన ఇవ్వబడిన పట్టికలో రాసిన తర్వాత ఏఏ మరకలు ఈ క్రింది వర్గాలలోకి వస్తాయో వర్గీకరించి పట్టికలో రాయండి.

| మరకల రకాలు | మరక |
|---|---|
| **వృక్ష సంబంధ మరకలు** | |
| **జిడ్డు మరకలు** | |
| **జంతు సంబంధ మరకలు** | |
| **ఖనిజ మరకలు** | |
| **వివిధ రకాలైన మరకలు** | |

ఈ మరకలను తొలగించడానికి డిప్పింగ్ లేదా స్పాంజింగ్ పద్దతులను వాడవచ్చు.

1. డిప్పింగ్ : ఈ పద్ధతిలో మడతలను తొలగించడానికి దుస్తులను నీటిలో నానబెట్టాలి. ఎక్కువ మరకలు గారి, పెద్ద పెద్ద మరకలు ఉన్న ఎడల ఈ విధంగా చేయాలి.

1. స్పాంజింగ్ : ఇది సర్వసాధారణ విధానము. మరక పడిన ప్రదేశము క్రింద కాగితము కానీ, పాత వస్త్రము గాని పెట్టాలి. ఇది మరకను వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుంది. తర్వాత స్పాంజి తీసుకొని సరైన ద్రావణములో ముంచి మరకపై ఉంచి రుద్దాలి.

**క్రింద ఇవ్వబడిన పేరాను పెద్దగా మరియు స్పష్టంగా చదవండి:**

మరకలను దాని మూలం ఆధారంగా వర్గీకరించారు. టీ, కాఫీ మరియు నూనె ఇవి వృక్ష సంబంధ మరకలు, పాలు, గుడ్డు మరియు రక్తం జంతు సంబంధమైన మరకలు, ఖనిజ మరకలు, తుప్పు, రంజనాలు, గడ్డి, చెమట వివిధ వర్గాలుగా విభజించడం జరిగింది. ఈ మరకలను తొలగించడానికి వేరు వేరు పద్ధతులలో తొలగించవచ్చు. మరక ఆధారంగా మరకను తొలగించడానికి కొన్ని పదార్థాలను ఎంచుకోవడం జరిగింది. బొరాక్స్ పౌడర్, అమ్మోనియం, హైడ్రోజన్ పెరాక్సైడ్, ఆక్సిజలిక్ ఆమ్లం మరియు ప్రయోగించడానికి బ్లీచింగ్ పౌడర్.

మరకలను తొలగించడానికి ఈవిధంగా వర్గీకరించారు.

| 1. మరక | తొలగించడానికి చేసే ప్రక్రియ | |
|---|---|---|
| 1. వృక్ష సంబంధమైన మరక | టీ, కాఫీ, పండ్ల మరకలు | |
| మరక | తెల్లని వస్త్రాలు | రంగు వస్త్రాలు |
| టీ, కాఫీ, పండ్లు | **కొత్త మరక**<br>మరకపై వేడి నీరు పోయాలి<br><br>**పాత మరక**<br>ముస్తులపై మరక పడిన చోట గ్లిజరిన్‌లో ముంచాలి లేదా మరక పడిన భాగాన్ని మగ్ లేదా పాన్ పైన పెట్టి దానిపైన వేడినీరు పోయాలి. | నీళ్ళలో బోరాక్స్ పౌడర్, 2 కప్పుల నీళ్ళు + 1/2 చిన్న చెంచా బోరాక్స్ మిశ్రమంలో కలపాలి. దీనిలో ఈ వస్త్రాన్ని ముంచాలి.<br><br>తెల్లని వస్త్రాలకు ఉపయోగించాల్సిన ప్రక్రియలను అనుసరించాలి. |
| 2. జంతు సంబంధమైన మరక | రక్తము, పాలు, గుడ్డు మొ॥వి | |
| తొలగించడానికి చేసే ప్రక్రియ | ఈ మరకలు వేడి నుండి కాపాడాలి. ఎందుకంటే, ఈ మరకలలో ప్రోటీన్ ఉంటుంది. కాబట్టి వేడి వల్ల అవి దుస్తులపై అతుక్కుపోతాయి. | |

| మరక | తెల్లని వస్త్రాలు | రంగు వస్త్రాలు |
|---|---|---|
| రక్తము, పాలు, గుడ్డు | **కొత్త మరక**<br>చల్లని నీటితో మరియు సబ్బుతో ఉతకాలి.<br><br>**పాత మరక**<br>ఉప్పు నీళ్ళు (2 చిన్న చెంచాల ఉప్పు ఒక బకెట్‌లో వేసి ముంచాలి లేదా కొంచెం అమ్మోనియాలో ముంచాలి) | తెల్లని వస్త్రాలకు ఏ విధంగా చేశారో ఆ విధంగానే చేయాలి. |
| 3. జిడ్డు మరక | వెన్న, నెయ్యి, నూనె, లిప్‌స్టిక్, బూట్ పాలిష్ | |
| తొలగించడానికి చేసే ప్రక్రియ | జిడ్డు గల పదార్థాన్ని తొలగించాలంటే జిడ్డును పీల్చుకోగలిగే పదార్థాలను వాడాలి. ఉదాహరణ టాల్కం పౌడర్, చాక్‌పీస్‌ను ఉపయోగించాలి. తరువాత మరకను తొలగించాలి. | |
| మరక | తెల్లని వస్త్రాలు | రంగు వస్త్రాలు |
| వెన్న, నెయ్యి, నూనె, కూర మరకలు | **కొత్త మరక**<br>వేడి నీళ్ళలో సబ్బుతో ఉతకాలి. ఎండలో గడ్డిపై లేదా మొక్కలపై వేసి ఆరనివ్వాలి.<br><br>**పాత మరక**<br>సబ్బును నీటిలో ఒక లేపనంలాగా చేసి మరకపై పెట్టాలి. మరక తొలిగి పోయేంత వరకు ఎండలో పెట్టకూడదు. | తెల్లని వస్త్రాలకు ఏ విధంగా ఉతుకుతామో అదే విధం ఉతాకాలి. నీడలో ఆరవేయాలి. |

| | | |
|---|---|---|
| 4. ఖనిజ సంబంధమైన మరక | తుప్పు మరియు ఇతర ఔషధ మరకలు | |
| తొలగించడానికి చేసే ప్రక్రియ | దీనిలో ప్రత్యేకంగా మరకలను విభజించారు. | |
| మరక | తెల్లని వస్త్రాలు | రంగు వస్త్రాలు |
| ఖనిజ మరకలు | **కొత్త మరక**<br>నిమ్మరసంతో ఉప్పును కలిపి మరకపై రుద్దాలి.<br>**పాత మరక**<br>దీనిలో తేలికగా ఉండే ఆక్సజెలిక్ ఆమ్లం మరియు బోరాక్స్ పౌడర్ని కూడా ఉపయోగించాలి. | తెల్లని వస్త్రాలకు ఏ విధంగా ఉతుకుతామో అదే విధంగా ఉతకాలి. నీడలో ఆరవేయాలి. |
| 5. వివిధ మరకలు | రంజనం, గడ్డి మరకలు, చెమట, బూజు, సిరా మరక, బాల్ పాయింట్ | |
| తొలగించడానికి చేసే ప్రక్రియ | దీనిలో ప్రత్యేకంగా మరకలను తొలగించాలి. | |
| మరక | తెల్లని వస్త్రాలు | రంగు వస్త్రాలు |
| సిరా | **కొత్త మరక**<br>సబ్బుతో పాటు చల్లని నీళ్ళలో ఉతకాలి.<br>**పాత మరక**<br>మజ్జిగలో అరగంట సేపు నానబెట్టాలి.<br>నిమ్మరసంతో లేదా ఉప్పుతో రుద్ది ఎండబెట్టాలి.<br>మరకలను బ్లీచింగ్ చేయాలి. | తెల్లని వస్త్రాలకు ఏ విధంగా ఉతుకుతామో అదే విధంగా ఉతకాలి. నీడలో ఆరవేయాలి.<br>వీటిని ముందుగానే ఉతికి నీడలో ఆరవేయాలి. |

**ఆక్టివిటి 2 :** ఇచ్చిన వాటిలో దేనినైనా ఉపయోగించి అన్ని రకాల మరకలను తొలగించాలి.

**ఇది మీకు తెలుసా? :** మన భారతదేశంలో ఉన్న రాష్ట్రాలలో చేతితో నేసిన వస్త్రాలకు ఒక్కో ప్రాముఖ్యత ఉంది. ప్రపంచమంతటా ఈ వస్త్రాలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. వస్త్రాలను చేతితో నేయుట అనేది పురాతన కాలం నుండి ఇప్పటి వరకు కొనసాగుతూ ఉంది. మన రాష్ట్రంలో చేతితో నేసే వస్త్రాలను గురించి మీకు ఏమైనా తెలుసా?

**కఠిన పదాలు :** పదార్థము, బ్లీచింగ్, బోరాక్స్, వనస్పతి మరక, జిడ్డు మరక, జంతు సంబంధమైన మరక, ఖనిజ మరకలు